## క్లుప్తంగా

### ఇంటింటికీ కుళాయి పనులు ప్రారంభం

**రావులపాలెం:** మండలంలోని వెదిరేశ్వరం లోని గుత్తులవారిపాలెంలో రూ.20.40 లక్షలతో చేపట్టనున్న ఇంటింటికీ కుళాయి పనులను మంగళవారం ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ప్రారంభించారు. పనులకు కొబ్బరికాయ కొట్టి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, వాడపల్లి దేవస్థానం చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, కొత్తపేట ఎంపీపీ మార్గన గంగాధరరావు, సర్పంచ్ బొక్కా కరుణాకరం, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొక్కా వెంకటలక్ష్మి, మాజీ వైస్ ఎంపీపీ దండు వెంకట సుబ్రహ్మణ్య వర్మ తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇప్పించండి

**అంబాజీపేట:** బేడ, బుడగ, జంగాల వారికి ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలను ఇప్పించి ఆదుకోవాలని బేడ (బుడ్గ) జంగం సంక్షేమ సంఘ నాయకులు కోరారు. మాచవరంలో తహసీల్దార్ టి.మంగతాయారుకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మంగళవారం అందజేశారు. గతంలో ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చే వారని గత పదేళ్ల నుంచి ఇవ్వడం లేదన్నారు. కుల ధ్రువీకరణ పత్రం లేకపోవం వల్ల విద్యార్థులకు వచ్చే స్కాలర్‌షిప్‌లు, వృద్ధులకు పింఛన్లు, సంక్షేమ పథకాలు పొందలేకపోతున్నామన్నారు. తమ సమస్యను సీఎం జగన్‌కి వివరించి ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రం ఇప్పించాలని కల్యాణం రాంబాబు, కప్పరి సుబ్బారావు, దుర్గాప్రసాద్ తదితరులు తహసీల్దార్‌తో పాటు ఎంపీపీ వెంకటేశ్వరరావును, జెడ్పీటీసీ వరలక్ష్మిలను కోరారు.

### రైఫిల్ షూటింగ్ కోచ్‌గా అర్హత సాధించిన రాజేష్

**పి.గన్నవరం:** మండలంలోని ముంగండ గ్రామానికి చెందిన పులిదిండి రాజేష్ జిల్లా స్థాయిలో మొట్టమొదటి సారిగా రైఫిల్ షూటింగ్ కోచ్‌గా అర్హత సాధించారు. న్యూఢిల్లీలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, నేతాజీ సుభాష్ చంద్రబోస్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ ఇటీవల నిర్వహించిన.. కోచ్ కోర్సు టెస్టులో రాజేష్ ఉత్తీర్ణుడయ్యారు. దీంతో ఆయన రైఫిల్ షూటింగ్ కోచ్‌గా అర్హత సాధించారు. రాజేష్‌ను డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా స్టేడియంలో కోచ్‌గా నియమిస్తే ఈ ప్రాంత క్రీడాకారులకు మేలు జరుగుతుందని జిల్లా ఆర్చరీ కోచ్ జేఎస్ఎస్ గోపాలకృష్ణ అన్నారు. రాజేష్‌ను పలువురు పీడీలు అభినందించారు.

### పోస్టల్ స్కీముల్ని వినియోగించుకోండి

**మామిడికుదురు:** పోస్టల్ శాఖ నూతనంగా ప్రవేశ పెట్టిన మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ (ఎంఎస్ఎస్‌సీ) పథకాన్ని వినియోగించుకోవాలని పోస్టల్ డిపార్ట్‌మెంట్ (అమలాపురం) సూపరింటెండెంట్ ఎస్.శ్రీధర్ సూచించారు. నగరం సబ్ పోస్టాఫీసు కార్యాలయంలో మంగళవారం సబ్ పోస్టు మాస్టర్ డి.రాజేష్ అధ్యక్షతన బీపీఎంలకు అవగాహన సదస్సు జరిగింది. పొన్నమండ, తాటిపాక, నగరం సెక్షన్ల పరిధిలో బీపీఎంలు ఈ సదస్సులో పాల్గొన్నారు. రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ మేళాను పురస్కరించుకుని ఈ సదస్సు ఏర్పాటు చేశారు. గతంలో ఉద్యోగులకు మాత్రమే వర్తించే పోస్టల్ ఇన్సూరెన్స్ పథకం ఇక నుంచి గ్రాడ్యుయేట్స్‌కి కూడా వర్తిస్తుందన్నారు. బ్యాంకుల ద్వారా అందించే అన్ని సదుపాయాలు పోస్టల్ శాఖ ద్వారా కూడా అందజేస్తున్నామని, పోస్టల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీధర్ సూచించారు. సమావేశంలో రాజోలు డివిజన్ ఇన్‌స్పెక్టర్ జె.వేణు పాల్గొన్నారు.

### దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

**సఖినేటిపల్లి:** దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని కోనసీమ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. మంగళవారం సఖినేటిపల్లిలో జేఏసీ అధ్యక్షుడు బొమ్మిడి నరసింహస్వామి ఆధ్వర్యాన కమిటీ సభ్యుడు పితాని ఏసుబాబు అధ్యక్షతన పై సమావేశం జరిగింది. దివ్యాంగుల హక్కుల చట్టం 2016 అమలు చేయాలని సమావేశం తీర్మానించింది.

### పలువురు బాధితులకు ఎమ్మెల్యే సాయం

**రావులపాలెం:** అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి మంగళవారం గ్రామంలో పర్యటించి పరామర్శించి వారికి ఆర్థిక సాయాన్ని అందజేశారు. పెరాలసిస్‌తో బాధపడుతున్న వెదిరేశ్వరం గ్రామం పితానివారిపాలెంకు చెందిన గుబ్బల వెంకట సత్యం, కుడుపూడి శ్రీనును పరామర్శించి చెరో రూ.5 వేలు, గుత్తుల వెంకన్నను పరామర్శించి రూ.3 వేలు, గుత్తులవారిపాలెంకు చెందిన పితాని జయశ్రీని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయాలను ఎమ్మెలే జగ్గిరెడ్డి అందజేశారు.

### విద్యుత్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**కొత్తపేట:** మండలంలోని విద్యుత్ వినియోగదారులు అందరూ పెండింగ్‌లో ఉన్న కరెంట్ బిల్లులు వెంటనే చెల్లించాలని మంగళవారం ఆ శాఖ అమలాపురం డీఈఈ ఎం.రవికుమార్ కోరారు. పెండింగ్‌లో ఉన్న ఏ, సీ, డీ బిల్లులు, అడిషనల్ లోడ్ బిల్లులు అన్నీ చెల్లించాలని పేర్కొన్నారు. ఈ నెల 20న (గురువారం) విద్యుత్ శాఖ వారు తనిఖీలు నిర్వహిస్తారని, ఏ విధమైన బకాయిలు ఉన్నా వెంటనే విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని ఈఈ హెచ్చరించారు.

# జగనన్న సురక్షతో ఉచితంగా ధ్రువపత్రాలు

- ఎమ్మెల్యేలు కొండేటి, రాపాక
- వివిధ గ్రామాల్లో ధ్రువపత్రాల పంపిణీ


మాచవరంలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు


లక్కవరంలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే రాపాక వర ప్రసాదరావు

**మలికిపురం:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాజోలు ఎమ్మెల్యే రాపాక వర ప్రసాదరావు అన్నారు. మలికిపురం మండలం లక్కవరంలో మంగళవారం జరిగిన జగనన్న సురక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పాలనలో ఓవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి 'జగన్ సురక్ష'తో మరింత పురోభివృద్ధి చెందుతుందన్నారు.మన రాష్ట్రానికి ఇలాంటి సీఎం ఉండటం మన అందరి అదృష్టమన్నారు కార్యక్రమంలో సర్పంచ్ కోట పుష్పకుమారి, తహసీల్దార్ వీవీ నరసింహారావు, ఎంపీడీఓ ముత్యం వీరాస్వామి నాయుడు, వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మంగెన సింహాద్రి, కొడవటి దొరబాబు, ఉలిశెట్టి లక్ష్మణరావు, సాకా వెంకటేశ్వర్లు, యాండ్ర రాంబాబు, చింతా రాజబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**అంబాజీపేట:** జగనన్న సురక్ష ద్వారా ప్రతి పేద కుటుంబం సంక్షేమానికి భరోసా అని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. మాచవరం 1, 2 సచివాలయాల వద్ద ఎంపీడీఓ కె.సత్యనారాయణ, తహసీల్దార్ టి.మంగతాయారుల పర్యవేక్షణలో సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడ్డాయన్నారు. జగనన్న సురక్ష ద్వారా అర్హులంతా రూపాయి ఖర్చు లేకుండా అవసరమైన ధ్రువ పత్రాలను తీసుకునే అవకాశం రావడం శుభ పరిణామమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పేరి శ్రీనివాస్, జేసీఎస్ మండల కన్వీనర్ దొమ్మేటి సత్యమోహన్, వైస్ ఎంపీపీలు నేతల నాగరాజు, సూదాబత్తుల లక్ష్మీభార్గవి, ఏఎంసీ వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు, వాసంశెట్టి చినబాబు, కొర్లపాటి కోటబాబు, ఉందుర్తి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

**పి.గన్నవరం:** అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలను అందించాలన్న లక్ష్యంతో సంక్షేమ పథకాలకు అవసరమైన సర్టిఫికెట్లను జగనన్న సురక్ష ద్వారా ఉచితంగా అందిస్తున్నామని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. మండలంలోని నరేంద్రపురం–1, 2 గ్రామ సచివాలయాల్లో మంగళవారం సర్పంచ్ బీర వెంగమాంబ అధ్యక్షతన జరిగిన సభలో చిట్టిబాబు ముఖ్యఅతిథిగా మాట్లాడారు. మొత్తం 1200 సర్టిఫికెట్లను అందజేశారు. 15 మందికి ఆధార్ సేవలు అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జి.రవీంద్రనాథ్ ఠాగూర్, ఎంపీడీఓ ఎం.భారతి, డీటీ బి.గోపాలకృష్ణ, నాయకులు మెల్లం ప్రసాద్, జల్లి పండు, గుత్తుల త్రిమూర్తులు, సత్యనారాయణ, రాయుడు చిన్న, నాగేంద్ర, నేలపూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**సఖినేటిపల్లి:** మండలంలోని ఉయ్యూరువారి మెరకలో మంగళవారం అధికారులు జగనన్న సురక్షను నిర్వహించారు. సర్పంచ్ ఓగూరి రత్నకుమారి అధ్యక్షతన జరిగిన ఈ క్యాంపులో అధికారులు సిద్ధం చేసిన వివిధ ధ్రువపత్రాలను ఎంపీపీ వీరా మల్లిబాబు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎంపీడీవో జి.బీమారావు, డీటీ సీహెచ్ భాస్కర్, ఎంపీటీసీలు గుబ్బల ఆంజనేయులు, ఇంజేటి కృష్ణవేణి, ఉపసర్పంచ్ చెంపాటి రామకృష్ణంరాజు, నాయకులు కారుపర్తి నాగేశ్వరరావు, ఓగూరి బాబులు, ఇంజేటి విజయకుమార్, చింతా సుధాకర్‌రావు, ఉప్పు సోమరాజు, మేడిది రెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

**ఆత్రేయపురం:** మండలంలోని ర్యాలి, మెర్లపాలెం గ్రామాల్లో సర్పంచ్‌లు కొండమంచిలి లక్ష్మి, మెర్ల శ్రీరామచంద్రమూర్తి అధ్యక్షతన మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. ర్యాలి సచివాలయం వద్ద కప్పల శ్రీధర్, జెడ్పీటీసీ బోణం సాయిబాబా, ఎంపీటీసీ కుంచే సత్యవతి, తహసీల్దారు డీవీఎస్ అనిల్‌కుమార్‌లు పాల్గొన్నారు. మెర్లపాలెంలో పార్టీ మండల కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు, ఎంపీడీఓ నాతి బుజ్జి, మాజీ సర్పంచ్ జంపన సుబ్బరాజు పాల్గొని ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలను ప్రజలకు అందించారు.

**అయినవిల్లి:** జగన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. మంగళవారం మండలంలోని రెండు గ్రామాల్లో జగనన్న సురక్ష నిర్వహించారు. సిరిపల్లిలో జరిగిన జగన్న సురక్షలో ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో సర్పంచులు కుడుపూడి శాంతావతి, వార జయసావిత్రి, ఎంపీడీఓ తాడి శ్రీ నరసింహచార్యులు, తహసీల్దార్ సీహెచ్ నాగలక్ష్మమ్మ, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీ అనురాధను కలసిన నాయకులు


మొగళ్లమూరులో ఎంపీ నివాసంలో ఆమెతో శంకరరావు తదితరులు

**సఖినేటిపల్లి:** ఎంపీ చింతా అనురాధను మంగళవారం మొగళ్లమూరులో మోరికి చెందిన పలువురు నాయకులు కలిశారు. గ్రామంలో ఇప్పటికే పోస్టాఫీసుకు స్థలం కేటాయించిన నేపథ్యంలో భవన నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా కేంద్రంతో చర్చించాలని వారు కోరారు. ఇందుకు సంబంధించి నిధుల విడుదల, ఇతర పనులను వేగవంతం చేయాలని కూడా వారు ఎంపీకి విజ్ఞప్తి చేశారు. జాన శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**రాజోలు:** పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని తహసీల్దార్ బీఎం ముక్తేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో వన మహోత్సవం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు తహసీల్దార్ మొక్కలు పంపిణీ చేశారు.

# నేటి నుంచి మొహర్రం ప్రార్థనలు

**కొత్తపేట:** ముస్లింలు రంజాన్, బక్రీద్ తరువాత జరుపుకునే ముఖ్యమైన పండగల్లో మొహర్రం ఒకటి. మహ్మద్ ప్రవక్త మనవళ్ల హసన్, హుస్సేన్ బలిదానానికి ప్రతీకగా ఈ పవిత్రమైన మొహర్రం పండగను పురస్కరించుకుని బుధవారం రాత్రి నుంచి 10 రోజుల పాటు ప్రత్యేక ప్రార్థనలతో సంతాప దినాలు పాటించనున్నారు. ముస్లిం పెద్దలు తెలిపిన వివరాలు ప్రకారం మొహర్రం మాసం ఆరంభం రోజున ఇస్లామ్ నూతన సంవత్సరం ప్రారంభమౌతుంది. మొహర్రం ఇస్లామీయ క్యాలెండర్‌లోని మొదటి నెల, ఇస్లామీయ సంవత్సరాది. బలిదానమైన వీరుల ఆత్మ శాంతికి ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారు. 11 వ రోజు పవిత్ర మొహర్రం పర్వదినం సందర్భంగా ముస్లింలు అందరూ పవిత్రంగా మసీదులకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటారు. ఆ మేరకు ఏర్పాట్లు చేసినట్టు వారు తెలిపారు.

**మామిడికుదురు:** త్యాగాలకు ప్రతీకగా మొహర్రం సంతాప దినాలను షియా ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. మొహర్రం సంతాప దినాలు బుధవారం నుంచి నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. రాత్రి ఆకాశంలో నెలవంక దర్శనంతో దివిటీలు వెలిగించి సంతాప కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. చంద్రవంక దర్శనంతో మొదలై రెండు నెలల పాటు నిత్యం మజ్లిస్‌లు (స్మారక ప్రార్థనలు), మాతం (దుఃఖంతో గుండెలు బాదుకోవడం) నిర్వహిస్తూ ఇమామ్ హుస్సేన్ పరివారానికి శ్రద్ధాంజలి ఘటిస్తారు. మొహర్రం సంతాప దినాల కోసం మామిడికుదురు, నగరం, మొగలికుదురు గ్రామాల్లోని 40 పంజాల్లో ఏర్పాట్లు చేశారు. ఈ పంజాల్లో పీర్లను ప్రతిష్టిస్తారు. ఇళ్లకు తెల్లని సున్నం వేసి, షియా ముస్లింలంతా నల్లని దుస్తులు ధరించి కార్యక్రమాల్లో పాల్గొంటారు.


కొత్తపేట మసీదు

### పేద రైతులకు సాయం చేయాలి

**సఖినేటిపల్లి:** అంతర్వేది లక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానం భూముల సాగుదారులుగా ఉన్న పేద కౌలు రైతులకు ప్రకృతి వైపరీత్యాల రీత్యా నష్టపోతున్న సందర్భాల్లో పరిహారం అందజేయాలని ఏపీ రైతు సంఘం, రాజోలు ఏరియా సమావేశం కోరింది. మంగళవారం అంతర్వేదికరలో కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లి బుజ్జిబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు చెల్లుబోయిన కేశవశెట్టి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అసైన్డ్ భూములపై యాజమాన్యం హక్కు కల్పిస్తామని ప్రభుత్వం నిర్ణయించిందని, దీని వలన అసైన్డ్ భూములు పొందిన దళితులు, పేదలకు నష్టం కలుగుతుందని కేశవశెట్టి అన్నారు. ఈ నెల 21న సొసైటీ భూముల సాగుదారుల సంఘాల సమన్వయ కమిటీ విస్తృత సమావేశం సఖినేటిపల్లి మండలంలో జరపాలని సమావేశం తీర్మానించింది. నాయకులు జంపన ప్రసాదరావు, గెడ్డం ప్రభాకర్‌రావు, దొండపాటి చిట్టిబాబు, చెల్లుబోయిన తాతారావు పాల్గొన్నారు.

### వలంటీర్లకు వందనం

#### సహాయం మరువలేనిది

మా ప్రాంత వలంటీర్ వాసంశెట్టి పాపాయమ్మ అందించిన సహాయం మరువలేనిది. ప్రభుత్వం ద్వారా అందించే ప్రతి పథకాన్ని ఎప్పటికప్పుడు మాకు తెలియజేయడంతో పాటు స్వయంగా ఇంటికొచ్చి సంబంధిత పత్రాలను తీసుకెళ్లి సాయం చేస్తారు. మా కుటుంబానికి చేయూత, పథకాలు అందడంతో పాటు విలువైన ఆరోగ్య శ్రీకార్డు వచ్చేందుకు వలంటీర్ పూర్తిగా సహకరించారు. వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి మాకు ఎంతో మేలు చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు. – అయినవిల్లి


మడుపల్లిలో గౌరీసునీతకు ఆరోగ్యశ్రీ కార్డు అందజేస్తున్న వలంటీర్

#### ఇంటి వద్దే లబ్ధి అందుకుంటున్నాం

మా వలంటీర్ ఒకటో తేదీ తెల్లవారకుండానే ఇంటి తలుపు తట్టి నాకు పింఛన్ సొమ్ములు ఇచ్చి వెళుతుంది. మా వలంటీర్ శ్రీతలపుల కుమారి వరదల సమయంలోను మాకు చేదోడు వాదోడుగా నిలిచింది. ప్రభుత్వం సాయం, స్వచ్ఛంద సేవా సంస్థల సాయం మాకు నేరుగా అందేటట్లు చేసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అందుకుంటున్నామంటే వలంటీరే కారణం. – అయినవిల్లి


అయినవిల్లిలంకలో జిత్తుక వెంకట్రావుకు పింఛన్ అందిస్తున్న వలంటీర్

# సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం


రాజోలు ఆర్టీసీ డిపో వద్ద సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న డీఎం భాస్కరరావు

**రాజోలు:** సీఎం జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి రాజోలు ఆర్టీసీ డిపో ఉద్యోగులు మంగళవారం క్షీరాభిషేకం చేశారు. డిపో మేనేజర్ పి.భాస్కరరావు ఆధ్వర్యంలో వివిధ యూనియన్ల నాయకులు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, అద్దె బస్సు డ్రైవర్లు సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. డీఎం భాస్కరరావు మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసి ఉద్యోగ భద్రత కల్పించి సీఎం జగన్ ఎంతో మేలు చేశారన్నారు. కరోనా కష్ట కాలంలో ఆర్టీసీ ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆదుకున్నారన్నారు.


రావులపాలెంలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఆర్టీసీ డీఎం కుమార్, సిబ్బంది

#### రావులపాలెంలో..

**రావులపాలెం:** స్థానిక ఆర్టీసీ డిపో ఆవరణలో మంగళవారం డీఎం కేడీఎంఎస్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ ఎంప్లాయిస్ యూనియన్లు, సిబ్బంది సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. డీఎం కుమార్ మాట్లాడుతూ ఏపీఎస్ఆర్టీసీని ఏపీపీటీడీగా ప్రభుత్వంలో విలీనం చేసినందుకు తమకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా గుర్తింపు లభించిందన్నారు. దీనికి కృతజ్ఞతగా సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశామన్నారు. సీఎంకు వారు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా..

**రావులపాలెం:** ప్రజా సమస్యలు పరిష్కరించడంతో పాటు మెరుగైన పాలన అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వెదిరేశ్వరంలో ఎమ్మెల్యే రెండోరోజు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని పలు వీధుల్లో ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ప్రతి గడపకూ వెళ్లి వారికి సీఎం జగన్ ప్రభుత్వంలో అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడ చిన్నారులకు అందిస్తున్న పోషకాహారాన్ని పరిశీలించారు. అనంతరం ఎంపీపీ పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు ఐడీ కార్డులు, డైరీలు అందజేశారు. కార్యక్రమంలో కొత్తపేట పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు కొప్పన శివ, జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, వాడపల్లి దేవస్థానం చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, సర్పంచ్ బొక్కా కారుణాకరం, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొక్కా వెంకటలక్ష్మి, మండల కన్వీనర్ దొమ్మేటి అర్జునరావు, రావులపాలెం చాబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కర్రి నాగిరెడ్డి, వైస్ ఎంపీపీలు గన్నవరపు వెంకటరావు, బొక్కా ప్రసాద్, మాజీ వైస్ ఎంపీపీ దండు వెంకట సుబ్రహ్మణ్య వర్మ తదితరులు పాల్గొన్నారు.


వెదిరేశ్వరంలో లబ్ధిదారులకు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి తదితరులు

### ప్రజారోగ్య పరిరక్షణకు చిత్తశుద్ధితో పనిచేయాలి

**కొత్తపేట:** ప్రభుత్వ లక్ష్యం మేరకు ప్రజారోగ్య పరిరక్షణకు వైద్యులు, సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి (డీఎంఅండ్‌హెచ్‌ఓ) ఎం.దుర్గారావు దొర సూచించారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని పీహెచ్‌సీల వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. స్థానిక డివిజన్ అధికారి ఎం.సుమలత అధ్యక్షతన జరిగిన సమావేశంలో డీఎంఅండ్‌హెచ్‌ఓ పాల్గొని పీహెచ్‌సీల వారీగా అన్ని కార్యక్రమాల ప్రగతిని, జాతీయ ఆరోగ్య ప్రోగ్రాంల అమలు తీరుపై సమీక్షించారు. ప్రసవాలు ఆస్పత్రుల్లో, పీహెచ్‌సీల్లో చేయాలని, ప్రతి కేసుకు జేఎస్‌వై ఇవ్వాలని, ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంపై అవగాహన కల్పించి ఓపీ సేవలు, ఫాలో అప్స్ పెంచాలని సూచించారు. వర్షాలు, వరదల కారణంగా అంటువ్యాధులు ప్రబలకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందిస్తూ డివిజన్ పరిధిలో అన్ని కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. సమావేశంలో జిల్లా నోడల్ అధికారులు డాక్టర్ జాన్‌లేవి, డాక్టర్ శివగాయత్రి, పీహెచ్‌సీల వైద్యాధికారులు, పర్యవేక్షణ సిబ్బంది పాల్గొన్నారు.

### భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

**అంబాజీపేట:** నూతనంగా నిర్మిస్తున్న అంగన్‌వాడీ భవనాన్ని త్వరితగతిన పూర్తి చేసేలా సంబంధిత ఇంజినీరింగ్ అధికారి చర్యలు తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ వై.విజయశ్రీ అన్నారు. మాచవరం శివారు మెట్ల కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులను మంగళవారం ఆమె పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ప్రీస్కూల్, పౌష్టికాహార పంపిణీ, విద్యార్థుల హాజరు శాతం తదితర రికార్డులను పరిశీలించారు. సీడీపీఓ వెంట సూపర్‌వైజర్ వి.మహాలక్ష్మి, అంగన్‌వాడీ వర్కర్ జి.దుర్గాదేవి ఉన్నారు.

### అవార్డుల సాధన దిశగా చేపట్టాల్సిన చర్యలపై సమావేశం

**సఖినేటిపల్లి:** మండలంలో స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్–2023 లక్ష్యాలు సాధించి, ఎక్కువ పంచాయతీలు అవార్డులు సాధించే దిశగా చేపట్టాల్సిన చర్యలపై మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో ఒక సమావేశం జరిగింది. ఎంపీడీవో జి.భీమారావు అధ్యక్షతన జరిగిన పై సమావేశంలో ఇందుకు సంబంధించిన విధి విధానాలను ఆయన వివరించారు. ఆయా శాఖల సమన్వయంతో ఈ దిశగా కృషి చేయాలని ఎంపీడీవో సూచించారు. తహసీల్దార్ వై.రామకుమారి, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రక్షాళనకు చర్యలు

**కొత్తపేట:** వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితా ప్రక్షాళనకు చర్యలు చేపట్టినట్టు స్థానిక ఆర్డీఓ, నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ఎం.ముక్కంటి తెలిపారు. దీనిపై సోమవారం రాత్రి స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వివరాలను మంగళవారం పత్రికలకు విడుదల చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను అనుసరించి స్పెషల్ సమ్మరీ రివిజన్–2024 లో భాగంగా నెంబర్ 47–కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్ లిస్టుల ప్రక్షాళనకు ఈ నెల 21 నుంచి వచ్చే నెల 21 వరకూ బూత్ స్థాయి అధికారులతో ఇంటింటా వెరిఫికేషన్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ వెరిఫికేషన్‌లో ఓటరు పేరు/ తండ్రి పేరులో తప్పులు, ఫొటో మార్పు, డోర్ నెంబర్ తప్పులు గుర్తించడం, అర్హత కలిగిన కొత్త ఓటర్లను గుర్తించడం, శాశ్వత గ్రామాంతరాలు, వివాహం అయి వురే ఊరికి వెళ్లిన వారి వివరాలు, మరణించిన వారి వివరాలు గుర్తించడం ద్వారా ఓటర్ లిస్టు ప్రక్షాళన చేయనున్నట్టు పేర్కొన్నారు. ఇందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు బీఎల్ఓలకు, వారి ద్వారా ప్రజలకు అవగాహన కల్పించుటకు ఇంటింటా వెరిఫికేషన్‌కు సహకరించాలని కోరారు. సమావేశంలో తహసీల్దార్ జీడీ కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.


కొత్తపేటలో ఓటర్ల జాబితా ప్రక్షాళనపై మాట్లాడుతున్న ఆర్డీవో ముక్కంటి

### ఎస్ఈబీ సీజ్ చేసిన వాహనాల వేలం

**అలమూరు:** స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) దాడుల్లో పట్టుబడ్డ బైక్‌లకు అమలాపురం డిప్యూటీ కమిషనరేట్ ఆదేశాల మేరకు ఈనెల 24న వేలం నిర్వహించనున్నట్లు సీఐ సీహెచ్ అరుణమ్మ తెలిపారు. ఆసక్తి కలిగిన కక్షిదారులు నిర్ణీత సొమ్మును దరావత్తుగా చెల్లించి ఉదయం పది గంటలకు స్థానిక ఎస్ఈబీ కార్యాలయంలో జరిగే వేలంలో పాల్గొనాలని సూచించారు. ఇతర వివరాలకు ఎస్ఈబీ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

### ఎస్ఎస్ఎస్ సభ్యుడు సూరిబాబు మృతి

**పి.గన్నవరం:** గ్రామానికి చెందిన ప్రముఖ వ్యక్తి, సత్య సాయి బాబా సేవా సమితి(ఎస్ఎస్ఎస్) మాజీ కన్వీనర్ గన్నవరపు సూర్యనారాయణమూర్తి (78) (సూరిబాబు) మంగళవారం ఉదయం మృతి చెందారు. ఆయన అనేక సామాజిక సేవల్లో పాల్గొన్నారు. సూరిబాబు మృతికి ఎస్ఎస్ఎస్ సభ్యులు చొల్లంగి సత్తిబాబు, బైరవభొట్ల సత్య వెంకట నారాయణమూర్తి, గుబ్బల కృష్ణమూర్తి, బొరుసు సత్యనారాయణ మూర్తి తదితరులు సంతాపం తెలిపారు.

# పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి

**రాజోలు:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. మంగళవారం పొన్నమండలో వైఎస్సార్ గ్రామ శాఖ నూతన కార్యవర్గం నియామకం జరిగింది. సర్పంచ్ కుక్కల బేబీకుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు ముఖ్యఅతిథిగా పాల్గొని కమిటీని ఏర్పాటు చేశారు. పొన్నమండ గ్రామ సచివాలయాలు–1, 2 పరిధిలో రెండు నూతన కమిటీలను నియమించారు. పొన్నమండ–1 అధ్యక్ష, కార్యదర్శులుగా కుక్కల శ్రీనివాస్, నక్కా వెంకట్, యూత్ లీడర్‌గా మోకా రవి, పొన్నమండ–2 అధ్యక్ష, కార్యదర్శులుగా రాపాక శ్రీనివాస్, గొల్లమందల రవి, యూత్‌లీడర్‌గా కడలి శ్రీను నియమితులయ్యారు. జెడ్పీటీసీ మట్టా శైలజ, మండల పార్టీ అధ్యక్షుడు కట్టా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### జగనన్న పథకాలు దేశానికే ఆదర్శం

**అంబాజీపేట:** ప్రజా అభివృద్ధే లక్ష్యంగా సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. మాచవరంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే చిట్టిబాబు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరించారు. ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్ ప్రవేశపెట్టిన వలంటీర్, సచివాలయ వ్యవస్థలు దేశానికి ఆదర్శంగా ఉన్నాయన్నారు. జగనన్న అందిస్తున్న సంక్షేమ పాలను ప్రజలంతా స్వాగతిస్తున్నారన్నారు. ప్రతి గడపలో మరలా జగనన్నే సీఎంగా రావాలని ఆకాంక్షిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పేరి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ వేటుకూరి వెంకట్రాజు, నాగవరపు నాగరాజు, సొసైటీ అధ్యక్షుడు దొమ్మేటి సత్యమోహన్, కొర్లపాటి కోటబాబు, మైలా ఆనందరావు, కుడుపూడి సత్తిబాబు, ఉందుర్తి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

### అజేయశక్తిగా వైఎస్సార్ సీపీ

**మలికిపురం:** రాష్ట్రంలో అజేయ శక్తిగా వైఎస్సార్ సీపీ అవతరించిందని రాజోలు ఎమ్మెల్యే రాపాక వర ప్రసాదరావు అన్నారు. మండలంలోని తూర్పుపాలెంలో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే రాపాక పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు. వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, పార్టీ గృహ సారథులు, కన్వీనర్లతో కలసి ఇంటింటికీ తిరిగి ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి ఏమేమి పథకాలు అందుతున్నాయని వారిని ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ నిరంతరం జగన్ సారథ్యంలోని వైఎస్సార్ సీపీ రాష్ట్రంలో బలమైన శక్తిగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి వ్యక్తికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందించాలన్నదే సీఎం జగన్ లక్ష్యమన్నారు. ప్రభుత్వ పాలన ప్రజల వద్దకే తీసుకువచ్చారని, అందుకోసమే వలంటీర్ల వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చారని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఏవీ బ్రహ్మాజీరావు, ఎంపీటీసీ ఒగ్గు సుబ్బారావు, ఏ రాంబాబు, ఏఎంసీ ఉపాధ్యక్షులు ఎస్.బాబ్జి, జి.నారాయణమూర్తి, బి.సంజీవరావు, నల్లి సత్యం, రాజారావు తదితరులు పాల్గొన్నారు.